# మృతుని కుటుంబానికి అండగా ఆర్థిక సహాయం అందజేత

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు కాసు శ్రీనివాస్ రెడ్డి**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**తలకొండపల్లి మండలం వెల్జల్ గ్రామ పంచాయతీ పరిధిలో ఇశ్రాయపల్లి గ్రామంలో రాసులపల్లి కుమార్ అనారోగ్యంతో మరణించడం జరిగింది. విషయం స్థానిక నాయకులు ద్వారా తెలుసుకున్న తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని స్థానిక నాయకుల 3000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. కాంగ్రెస్ నాయకులు శతాబ్ది టౌన్షిప్ చైర్మన్ సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి మృతురాలి కుటుంబానికి 4000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెల్జల్ మాజీ ఉప సర్పంచ్ అజీజ్, మరియు మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఆరిఫ్, మల్లేష్ వడ్డే రాజు పులిజాల విష్ణు, పడాల శ్రీను, ఇస్రాయపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ యువకులు కశి రెడ్డి ప్రకాష్ రెడ్డి, శ్రీశైలం, సాయికిరణ్ శ్రీశైలం



మహేష్, ప్రసాద్, నవీన్, వెంకటేష్, ఆంజనేయులు నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## అక్షరాభ్యాసం అన్నప్రాసన



**అగ్నిధార న్యూస్ కమన్పూర్** శనివారం సిదిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని అంగన్వాడి కేంద్రంలో పోషణ అభియాన్ అక్షరాభ్యాస, అన్నప్రాసన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బంగారు కళ్యాణి ,ఉపసర్పంచ్ సర్పంచ్ కొత్తపల్లి సతీష్ అంగన్వా టీచర్ లక్ష్మి , ఏఎన్ఎం శ్రీలత, ఆశ వర్కర్ శ్రీలత అలాగే సిద్ధిపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడితో పాల్గొని పాఠశాల సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు.

## చేర్కూర్‌లో ఘనంగా ఈదమ్మా మందాత బ్రహ్మోత్సవాలు


**అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** వెల్దండ మండలం చేర్కూర్ గ్రామ పంచాయతీలో నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ ఈదమ్మా మందాత బ్రహ్మోత్సవాలకు తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి కల్వకుర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అమ్మ వారికి వస్త్రాలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గోలి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ,మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో గ్రామీణ అభివృద్ధి దేవాలయాల అభివృద్ధి,పేద ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి పనిచేసిందని తెలిపారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా యువతలో ఉత్సాహం పెంచేందుకు నిర్వహించిన క్రీడా పోటీల్లో విజేతలైన యువకులకు గోలి శ్రీనివాస్ రెడ్డి ఎడ్మ సత్యం బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్.**



**అగ్నిధారన్యూస్ (కల్వకుర్తి)** వెల్దండ మండలంలోని అజిలాపురం గ్రామానికి చెందిన పల్స నారయ్య అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. ఈ విషయాన్ని బీఆర్ఎస్ పార్టీ నాయకులు ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతురాలి కుటుంబానికి తక్షణ ఆర్థిక కసహాయం 3000 రూపాయలు అట్లాగే మాజీ సర్పంచ్ వెంకటయ్య 2000 రూపాయలు మొత్తం 5000 రూపాయలు పల్స శ్రీను కు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు సర్పంచ్ సిద్ధగోని రమేష్ గౌడ్ మాజీ సర్పంచ్ కాలే లక్ష్మమ్మ వెంకటయ్య. కాలే తిరుపతయ్య .గోరంట్ల రమేష్.కొప్పు కృష్ణయ్య, కొప్పుల రవికుమార్, సిద్ధగోని పరమేష్ వడ్డే అడువయ్య. కొప్పుల జగన్ కేశమౌని రవి గుడిగంటి తిరుపతయ్య. పల్స రామకృష్ణ. పల్స కొండల్ టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**అగ్నిధారన్యూస్ (కల్వకుర్తి)** కడ్తాల మండల కేంద్రానికి చెందిన గిన్నె జంగయ్య అనారోగ్యంతో బాధపడుతూ నిన్న రాత్రి హైదరాబాద్ నిమ్స్ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న స్థానిక మాజీ సర్పంచ్ లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి మృతదేహానికి పూల మాలలతో నివాలర్పించి, మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. మృతుడి కుటుంబానికి 5,000 ఆర్థిక సహాయం అందజేశారు. మృతుడి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని, అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అదేవిధంగా మాజీ సర్పంచ్ లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి మాట్లాడుతూ రాజకీయాలకు తావివ్వకుండా ప్రజల కోసం నిరంతరం పనిచేస్తూ ఉంటామని,సమాజ శ్రేయస్సే తమ ధ్యేయమని, మండల పరిధిలో ఎవరికి ఏ ఆపద వచ్చినా




మేమున్నామని బాధితులను అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపారు. మాజీ సర్పంచ్ తోపాటు వార్డు సభ్యులు నాగిల్ల మల్లయ్య,క్యామ వెంకటయ్య,సిద్దిగారి వెంకటేష్,మోగిల్ల శేఖర్,రాయికంటి శ్రీను,ముస్లి మహేష్,కంబాల అంజి, రాయికంటి సురేష్,భాను చారు,గుర్రాల ప్రవీణ్, తదితరులు ఉన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**సర్పంచ్ తలసాని కృష్ణారెడ్డి ఉప సర్పంచ్ నిజాముద్దీన్**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి మండల పరిధిలోని మార్చాల గ్రామానికి చెందిన బల్గం యాదమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ తలసాని కృష్ణ రెడ్డి, ఉప సర్పంచ్ నిజాముద్దీన్, మృతురాలి నివాసానికి చేరుకొని మృతదేహానికి పూల మాల వేసి 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయశీ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బాలయ్య, మాజీ సర్పంచ్ దేశం వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ మల్లేష్ యాదవ్, మాజీ ఉపసర్పంచ్ మదన్ మోహన్ రావు, వార్డు సభ్యులు వట్టేపు కిషోర్, డొక్క మల్లేష్, బిజినపల్లి బాలరాజు, మేకల బాలరాజ్, కంకల జంగమయ్య, మాజీ వార్డు సభ్యులు పురం రాంరెడ్డి,



నరేష్ గౌడ్, డొక్కా లింగం, నాయకులు కంకల పాపయ్య, చింతకాయ లక్ష్మయ్య, కుమ్మరి వెంకటయ్య, ఆవ ఐలేను, తాంద్ర తిరుపతి, కంకల రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు

## సర్పంచ్ లకు శిక్షణ తరగతులు

**శిక్షణ తరగతులకు తప్పక హాజరు కావాలి.**
**ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష.**
**వివరాలు వెల్లడించిన డిపిఓ వీర బుచ్చయ్య.**

**అగ్నిధారన్యూస్ (పెద్దపల్లి జిల్లా)**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించ తలపెట్టిన సర్పంచుల శిక్షణ తరగతుల్లో భాగంగా పెద్దపల్లి జిల్లాలోని 13 మండలాల్లోని 262 గ్రామ పంచాయతీలకు ఇటీవల ఎన్నికైన సర్పంచులకు జిల్లాలో రెండు విడతల్లో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించబడతాయని, పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారని, జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య శనివారం ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు. మొదటి విడత కమాన్పూర్ 9 గ్రామాలు ,పెద్దపల్లి 30 గ్రామాలు, సుల్తానాబాద్ 27 గ్రామాలు, ఓదెల 22 గ్రామాలు, పాలకుర్తి 16 గ్రామాలు, కాల్వ శ్రీరాంపూర్ 24 గ్రామాల సర్పంచులకు 19.01.2026 నుండి 23.01.2026 వ తేదీ వరకు, రెండో విడత ధర్మారం 29 గ్రామాలు, మంథని 35 గ్రామాలు, అంతర్గాం 15 గ్రామాలు, ఎలిగేడు 12 గ్రామాలు, జూలపల్లి 13 గ్రామాలు, రామగిరి 15 గ్రామాలు, ముత్తారం 15 గ్రామాల సర్పంచుల కు 4.02.2026 నుండి 08.2.2026 తేదీ వరకు.. పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ సమీపంలో గల మదర్ థెరిస్సా కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (పెద్దకల్వల)లో ఒక్కొక్క విడతకి ఐదు రోజుల చొప్పున రెసిడెన్షియల్ శిక్షణ తరగతులు ఉంటాయని తెలిపారు. ఇప్పటికే జిల్లాలోని సమస్త సర్పంచులకి




సంబంధిత ఎంపీడీవో, ఎంపీవో, గ్రామ పంచాయతీ కార్యదర్శుల ద్వారా సమాచారం అందించడం జరిగిందన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం అతి ముఖ్యమైనదిగా భావించి సర్పంచులు షెడ్యూల్ ప్రకారం ఆయా మండలాల వారీగా గ్రామ సర్పంచులు వారికి ఇవ్వబడిన తేదీలలో హాజరై పంచాయతీ రాజ్ బి 2018 చట్టం పైన అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా పంచాయతీ అధికారి ఆ ప్రకటనలో తెలిపారు. ఐదు రోజుల శిక్షణ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతుందన్నారు. శిక్షణకు వచ్చే గ్రామపంచాయతీ సర్పంచ్ లు విధిగా వెంట దుస్తులు, తగిన సామాగ్రి వెంట తెచ్చుకోవాలని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి సర్పంచ్ శిక్షణ కార్యక్రమంలో విధిగా హాజరు కావాలని అన్నారు.

# మున్సిపోల్ రిజర్వేషన్లు ఖరారు

**అగ్నిదార న్యూస్ సుల్తానాబాద్** ఎంతోకాలంగా ఉత్కంఠతో ఎదురుచూస్తున్న మున్సిపల్ ఎన్నికల రిజర్వేషన్లు ఖరారు కావడంతో ఆశావాహులకు నేటితో తెరపడింది. సుల్తానాబాద్ మున్సిపాలిటీలో మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ రిజర్వేషన్లు ఈ విధంగా ఖరారు అయ్యాయి. ఒకటో వార్డులో బీసీ మహిళ, రెండో వార్డులో అన్ రిజర్వుడు, మూడో వార్డులో అన్ రిజర్వుడు మహిళ, నాలుగో వార్డులో అన్ రిజర్వుడు,ఐదో వార్డులో బీసీ మహిళ, ఆరో వార్డులో అన్ రిజర్వ్, ఏడో వార్డులో ఎస్సీ జనరల్, ఎనిమిదో వార్డు ఎస్టి, తొమ్మిదో వార్డు అన్ రిజర్వుడు, పదో వార్డు బిసి, 11వ వార్డు ఎస్సి మహిళ, 12వ వార్డు అన్ రిజర్వ్ మహిళ, 13వ వార్డు బిసి మహిళ, 14, 15 వార్డులు అన్ రిజర్వుడ్ మహిళా గా ఖరారు అయ్యాయి.

## ఎనుముల కృష్ణారెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరులు ఎనుముల కృష్ణారెడ్డి వెల్దండ మండల కేంద్రంలోని మాజీ సర్పంచ్ భూపతి రెడ్డి నివాసానికి విచ్చేసిన సందర్భంగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాతో సన్మానించిన గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్, జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, ఈ కార్యక్రమంలో ఎన్నం కృష్ణారెడ్డి, శశి పాల్ రెడ్డి , మాజీ ఉపసర్పంచ్ వెంకటయ్య ముదిరాజ్ పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం చేసిన వెంకట చల్మారెడ్డి



**అగ్నిధారన్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి మండల పరిధిలోని మార్చాల గ్రామానికి చెందిన బల్గం యాదమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న తలసాని వెంకట చల్మారెడ్డి 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయశీ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో,మాజీ ఎంపీటీసీ జెలాల్, వార్డు సభ్యులు సికిందర్,మాజీ వార్డు సభ్యులు తాంద్ర వెంకటయ్య, బాలకృష్ణ గౌడ్, నాయకులు పల్చ రామచంద్రయ్యా గౌడ్,మేకల పాండు,పోలే రవి,బొచ్చు రామస్వామి,వట్టేపు రమేష్, రత్నం,పాండు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** వెల్దండ మండల కేంద్రానికి చెందిన దండుగుల అంతమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ మృతురాలి కుటుంబానికి సానుభూతి తెలుపుతూ మృత దేహానికి పూలమాలవేసి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ బస్నమోని శ్రీను, వార్డ్ సభ్యులు గోసుల కొండయ్య, మారేపల్లి శ్రీను, కాంగ్రెస్ సీనియరు నాయకులు కొయ్యల పుల్లయ్య రేవల్లి దర్గయ్య సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## జూలపల్లిలో గ్రామ సభ..!



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్,** కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో శనివారం గ్రామ సర్పంచ్ పోలుదాసరి వనిత సాయికుమార్ ఆధ్వర్యంలో " గ్రామ సభ " నిర్వహించడం జరిగింది. ఈ గ్రామసభలో ఉప సర్పంచ్ గడ్డం రాజమహేందర్, పంచాయతీ కార్యదర్శి అంబటి శంకర్ ,వార్డు సభ్యులు, గ్రామస్థాయి సిబ్బంది కారోబార్ బర్ల భూమయ్య,ఆశ కార్యకర్తలు వివో ఏలు అంగన్వాడి టీచర్లు రాజకీయ నాయకులు గ్రామ ప్రజలు మహిళలు అందరూ పాల్గొనడం జరిగింది

## ప్రజా బాటలో విద్యుత్ శాఖ అధికారులు..!



**అగ్నిధార న్యూస్ కమాన్పూర్** తెలంగాణ ప్రభుత్వం క్షేత్రస్థాయిలో విద్యుత్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే లక్ష్యంతో చేపట్టిన ప్రజా బాట కార్యక్రమంలో భాగంగా, కమాన్‌పూర్ మండల కేంద్రంలోని పలు విద్యుత్ సమస్యలను మంథని ఏడి వెంకట నారాయణ ఆధ్వర్యంలో పరిశీలించారు. సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కమాన్‌పూర్ గ్రామ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్, ఉపసర్పంచ్ రఫిక్ సోహెల్, కమాన్‌పూర్ ఏఇ అశోక్, వార్డు సభ్యులు పచ్చునూరి రాజ్ కుమార్, గుంజపడుగు నవీన్, గొట్టే సరిత-సంపత్, నాయకులు గుర్రం లక్ష్మీమల్లు,తోట రాజ్ కుమార్,విద్యుత్ శాఖ సిబ్బంది గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

